విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా 8న బంద్ విజయవంతం చేయండి

రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు పిలుపు

విశాలాంధ్ర - జలుమూరు/నరసన్నపేట : విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ విరమించుకోవాలని, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈనె 8న విద్యా సంస్థల బంద్ జయప్రదం చేయాలని, నరస న్నపేట నియోజకవర్గ కేంద్రంలో స్థానిక సౌభాగ్య లక్ష్మి కళ్యాణ మండపం వద్ద విద్యార్థి, యువజన సంఘాల, అన్ని రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొన్న శ్రీనివాస్ రావు అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ నాయకులు చాపర వెంకటరమణ, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ రవి, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు వరుణ్, తెలుగు యువత నాయకులు రవి, జనసేన నాయకులు బలగ ప్రవీణ్, పిల్లి దండాసి, తెలుగుదేశం పార్టీ నాయకులు కింజరాపు రామారావు, జామి వెంకటరమణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు దుప్పట్ల మధు సిఐటియు నాయుకులు నరసింహులు మాట్లాడుతూ దేశంలో ప్రభుత్వ ఆస్తులు కాపాడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానికి ఉందని అలాంటి ప్రభుత్వాలు విశాఖ స్టీల్ ప్రైవేటీకరణ చేసేందుకు ముందుకు సాగుతుందని, వీరుల త్యాగఫలం కారణంగా విశాఖ ఉక్కు నిర్మాణం సాధ్యమైందని వారు అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ప్లాంట్ పరిరక్షణకు చర్యలు తీసుకోవాలే కానీ ప్రభుత్వ ఆస్తులను అమ్మకం చేయడం అన్యాయం అన్నారు. కరోనా వేళలో కూడా దేశానికి సేవలందించిన ఘనత విశాఖ ఉక్కు ఫ్లాంట్ కు సొంతమని అన్నారు. ఫ్లాంటును ప్రైవేటీకరణ చేయకుండా అందరి కృషితో కాపాడుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ చేస్తున్న నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని విద్యాసంస్థలు స్వచ్ఛందంగా ఈనెల 8వ తేదీన జరిగే బందును అన్ని వర్గాలవారు బందును ప్రకటించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎ. రాము, నాయకులు ఆమోష్, సిద్దు, రామారావు సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు నెయ్యిల నారాయణ, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర - కవిటి : ఈనెల 4వ తేదీ నుండి 6 తేదీ వరకు ప్రకాశం జిల్లా ఒంగోలు వేదికగా జరగ బోయే అండర్ 17 సాఫ్ట్ బాల్ పోటీలకు మాణిక్యపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎంపిక అయినట్లు పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు బి సుమలత తెలిపారు. పాఠ శాలలో 10వ తరగతి చదువుతున్న ఎం మోహన సాయి,కే వినీల,కే లలిత అండర్ 17 సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి అండర్ 17 సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపిక పట్ల ప్రధానో పాధ్యా యురాలు సుమలత పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.ఎంపికకు కృషి చేసిన పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు ఎం తోటారావు, రవి కుమార్ మహంతి సేవలను పలువురు కొనియాడారు.

సీజనల్ వ్యాధులుపై అవగాహన : జెమ్స్ వైద్యులు

విశాలాంధ్ర - రణస్థలం : సీజనల్ వ్యాధులుపై గ్రామీణ వైద్యులు అవగాహన కలిగి ఉండాలని రాగోలు జెమ్స్ ఆసుపత్రి ప్రముఖ ఊపిరితిత్తులు వైద్యులు జివి.మోహన్, చిన్నపిల్లవైద్యులు పైడి కిషోర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో రణస్థలం, లావేరు, ఎచ్చెర్ల ఏరియా గ్రామీణ వైద్యులకు జెమ్స్ ఆసుపత్రి రాగోలు వైద్యులుతో ప్రథమ చికిత్సపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జెమ్స్ ఆసుపత్రిలో వైయస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా కేన్సర్, దీర్ఘకాలిక వ్యాధులతో పాటు అనేక వ్యాధులకు ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత వైద్యసేవలు అందిస్తున్నామని తెలిపారు. అలాగే గ్రామీణ వైద్యులు సేవలు గ్రామీణ ప్రజలకు ఎంతో ఉపయోగపడతారన్నారు. తక్కువ కర్చుతో మెరుగైన వైద్యం అందించాలన్నారు. సీజనల్ వ్యాధులుపై గ్రామీణ ప్రజలకు నిరంతరం అవగాహన పర్చాలని చూసించారు. జెమ్స్ ఆసుపత్రిలో అదునాతన యంత్రాలుతో తక్కువ ఖర్చులతో ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందిస్తున్నామని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యులు సంఘం అధ్యక్షులు గురజాపు రాము, ప్రదాన కార్యదర్శి కొత్తకోట్ల సింహాద్రినాయుడు మాట్లాడుతూ గ్రామీణ వైద్యులందరూ పరిది మించి వైద్యం చేయవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో జెమ్స్ ఆసుపత్రి ఎజిఎం విజయ్ భాస్కర్, సిబ్బంది సింహాచలం, మహేష్, రాంబాబు, గ్రామీణ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆఫ్ షోర్ రిజర్వాయర్ పనులు పునః ప్రారంభించాలి

విశాలాంధ్ర - పలాస : పలాస మండలం రేగులపాడు వద్ద ఆఫ్ షోర్ రిజర్వాయర్ పనులను పునః ప్రారంభం చేపట్టాలని పలాస నియోజకవర్గం జనసేన నాయకులు డాక్టర్ వి దుర్గారావు డిమాండ్ చేశారు.శుక్రవారం మండలం రేగులపాడు వద్ద ఆఫ్ షోర్ రిజర్వాయర్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగేళ్లు నిద్రపోయి గత వేసవి కాలంలో మట్టి పనులు ప్రారంభించి ప్రభుత్వం చేతులు దులువుకుందని, చేసిన పనులకు సంబంధించి సంబంధిత కాంట్రాక్టర్ కు నిధులు విడుదల చేయక పోవడంతో ఎక్కడ పనులు అక్కడ ఆగిపోయాయన్నారు. ప్రజా ప్రతి నిధులు పర్సంటేజీల కోసం కాంట్రాక్టర్ మీద ఒత్తిడి చేసి పనులను అడ్డుకోవడం దారుణమన్నారు. ఈ ప్రాంత ప్రజల ప్రయోజనాల కోసం నిర్మించ తలపెట్టిన రిజర్వాయర్ పనులు కోసం నిధులు తీసుకురాకుండా వచ్చిన నిధులలో ధనార్జన ధ్యేయంగా ఉన్న ప్రజాప్రతినిధులను వచ్చే ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పాలన్నారు. జనసేన కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఆఫ్ షోర్ రిజర్వాయర్ పనులను యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించి పూర్తి చేసి ఈ ప్రాంత ప్రజానీకానికి సాగునీరు అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ధర్మారావు గుంట కిరణ్ కుమార్ , శంకర్రావు, హేమ సుందర్ రావు పాల్గొన్నారు.

2024 ఎన్నికలకు సిద్ధంగా ఉన్నాం

- 17,542 మంది సిబ్బంది అవసరం
- రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం : జిల్లాలో 2024 సాధారణ ఎన్నికల నిర్వహణకు సర్వ సన్నద్ధంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ తెలిపారు. రాష్ట్ర ఎన్నికల నిర్వహణ ముఖ్య అధికారి ముఖేష్ కుమార్ మీనా అమరావతి నుంచి శుక్రవారం ఉదయం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఎస్పీ అర్.రాధికతో కలసి కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు 2357 పోలింగ్ స్టేషన్లను గుర్తించామని, సాయుధ భద్రత దళాలు మినహా 11,313 మంది పోలింగ్ ఆఫీసర్లతో కలిపి 17,542 మంది సిబ్బంది, పోలీసు వాహనాల మినహా 600 వరకూ వివిధ రకాల వాహనాలు అవసరమని గుర్తించామని పేర్కొన్నారు. ఎన్నికల విధుల నిర్వహణకు సిబ్బంది కోసం 9 శిక్షణా కేంద్రాలు, ఎన్నికల సామాగ్రి పంపిణీ కోసం 8 డిస్పాచ్ కేంద్రాలు, తిరిగి వాటిని స్వీక రించేందుకు 8 కేంద్రాలని, 16 స్ట్రాంగ్ రూమ్‌లను, 17 కౌంటింగ్ సెంటర్లను ఇప్పటికే గుర్తిం చామని వివరించారు. ఆయా కేంద్రాల వద్ద పోలీసు భద్రత కోసం 1300 మందిని సిబ్బంది నియమించనున్నట్లు జిల్లా ఎస్పీ రాధిక పేర్కొన్నారు. మొబైల్ సిగ్నల్స్ లేని 13 (పాతపట్నం 12, పలాస 1) పోలింగ్ కేంద్రాలను గుర్తించామని, రానున్న రెండు మూడు నెలల్లో అక్కడ కొత్తగా సెల్ ఫోన్ టవర్లను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. మావో యిస్టుల ప్రాబల్యం ఉన్న 15 పోలింగ్ కేంద్రాలను గుర్తించామని వివ రించారు. వచ్చే డిసెంబర్ నెలాఖరుకు పోలింగ్ సిబ్బందికి శిక్షణలు పూర్తి చేయనున్నట్లు కలెక్టర్ పేర్కొ న్నారు. జిల్లా ఎస్పీ రాధిక మాట్లాడుతూ 2019లో ఎన్నికల సందర్భంగా 672 ఎఫ్ఐఆర్ లు నమోదు చేశామని పేర్కొన్నారు. ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకూ రూ.53 లక్షలు విలువైన మద్యం సీజ్ చేసామని, 437 కిలోల గంజాయిని పట్టుకుని కేసులు నమోదు చేశామని వివరించారు. రానున్న ఎన్నికల దృష్ట్యా ఇప్పటినుంచే పటిష్టమైన, కట్టుదిట్టమైన నిఘాను పెట్టనున్నట్లు తెలిపారు. వీడియో కాన్ఫరెన్సో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు, అదనపు ఎస్పీ తిప్పేస్వామి తదితరులున్నారు.

చలి దుస్తులు వితరణ

విశాలాంధ్ర - సోంపేట : పి.శాసనాం గ్రామానికి చెందిన నీల రమేష్ మండపల్లి వద్ద ఉన్న సీతయ్య ఫౌండేషన్‌లో ఆశ్రయం పొందుతున్న వృద్ధులకు, అనాధలకు వస్త్ర దానం చేయాలనే సదుద్దేశంతో శుక్రవారం చలి కాలం సందర్భంగా చలి తీవ్రతను దృష్టిలో పెట్టుకుని చలి దుస్తులను, పండ్లను అందజేశారు. ఈ మేరకు వస్త్ర దానం చేసిన నీల రమేష్‌కు ఫౌండేషన్ నిర్వాహకులు గుల్ల మోహన్, గుల్ల రమేష్‌లు కృతజ్ఞతలు తెలిపారు.

అభివృద్ధి సంక్షేమం ఈ ప్రభుత్వానికి రెండు కళ్ళు

ఏపీ స్పీకర్ తమ్మినేని సీతారాం

విశాలాంధ్ర - సరుబుజ్జిలి : అభివృద్ధి సంక్షేమం ఈ ప్రభుత్వానికి రెండు కళ్ళు లాంటివని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అభివృద్ధి సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. సరుబుజ్జిలి జంక్షన్ నుండి బోర్రంపేట వరకు అర్అండ్‌బి రహదారికు శుక్రవారం శంకుస్థాపన చేశారు. సుమారు 2 కోట్ల 75 లక్షల నిధులతో సుమారు 7 కిలోమీటర్లు అర్అండ్‌బి రహదారికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్పీకర్ తమ్మినేని మాట్లాడుతూ అన్ని గ్రామాలలో రహదారులు నిర్మాణానికి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతున్నామన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ నాలుగున్నర సంవత్సరాలలో ఇచ్చిన హామీలను నెరవేర్చి ఆదర్శవంతమైన పాలన అందిస్తున్నరన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కేవిజి సత్యనారాయణ జడ్పిటిసి సురవరపు నాగేశ్వరరావు స్థానిక సర్పంచ్ బొడ్డేపల్లి వెంకట సూర్య చాందిని, బిసి సెల్ డైరెక్టర్ ముదడ్ల రమణ, ఎస్ సి సెల్ డైరెక్టర్ ఎడ్ల ఈశ్వరరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బద్రి రామారావు తదితర వైఎస్ఆర్ పార్టీ సర్పంచులు, ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

సేవలు అందించిన డాక్టర్లకు ఘన సన్మానం

విశాలాంధ్ర - కొత్తూరు : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో నెలరోజుల పాటు గ్రామాల్లో తమ సేవలు అందించిన ప్రభుత్వ వైద్యులను ఏం.ఎల్.ఏ రెడ్డి శాంతి శాలువా కప్పి సన్మా నించారు మండలం పొన్నూటూరు గ్రామ ంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్య క్రమంలో డాక్టర్లను సన్మానించారు. ఈ కార్య క్రమంలో వైసీపీ నాయుకులు గండి వలస ఆనందరావు, భూర్లి శ్రీనివాసరావు, చీకటి రాజులు నాయుడు తదితరులు పాల్గొన్నారు

రాజకీయ ఒత్తిళ్ళకు తలగొద్దు

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : ఓటర్ల నమోదు విషయంలో బి.ఎల్.ఓలు స్థానిక అధికారులు అప్రమత్తంగా ఉండాలని పలాస ఆర్డీఓ ఎస్. భరత్ నాయక్ అన్నారు. తహాశిల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఓటర్ నమోదు పై సమీక్ష నిర్వహించారు. నేడు, రేపు నిర్వహించనున్న ఓటరు నమోదు, సవరణ విషయాల్లో రాజకీయ ఒత్తిళ్ళకు తలొగ్గొకుండా వ్యవహరించాలని కోరారు. ఓటర్ల వివరాలు సరి చూసుకుని చేర్పులు మార్పులు చేయాలని అన్నారు. ఓటర్లను తొలగించేటప్పుడు వారి అబి ప్రాయాలు నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటర్ల సవరణకు నమోదుకు డిసెంబర్ 9 వరకూ అవకాశం ఉన్నా, ప్రత్యేక నమోదు తేదీల్లో సాధ్యమైనంత త్వరగా పని పూర్తి చేయాలని, తక్షణం యాప్‌లో అప్‌లోడ్ చేయాలని, పోలింగ్ బూత్‌ల వద్ద రెండు రోజులూ బి.ఎల్.ఓలు అందుబాటులో ఉండాలని కోరారు. ఈ సమావేశంలో తహాశిల్దార్ ఎస్. గురుప్రసాద్, ఎన్నికల డెప్యూటీ తహాశిల్దార్ శ్రీహరి తదితరులుపాల్గొన్నారు.

ఘనంగా 'కోట' జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - ఆమదాలవలస : సామాజిక న్యాయాన్ని ధర్మాన్ని పాటించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని వైఎస్ ఆర్ సి పి సీనియర్ నాయకులు కోట గోవిందరావు అన్నారు. ఆమదాల వలస వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు కోట గోవింద రావు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారంనాడు తన కార్యాలయంలో ఆత్మీయులను మిత్రులను పార్టీ అభిమానులను శ్రేయో భిలాషులను కోట పుట్టినరోజు సందర్భంగా శుభా కాంక్షలు తెలిపి ఆలింగనాలు చేస్తూ ఆశీ ర్వదించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ జగనన్న పాలన జనం మెచ్చిన పాలనా అని 77 సంవత్సరాల స్వతంత్ర భారతావనిలో ఏ ఒక్క రాజకీయ నాయకులు కూడా సామాజి క ధర్మం పాటించలేని పరిస్థితుల్లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ధర్మాన్ని పాటించిన ఏకైక వ్యక్తి అని కొనియాడారు. ఆయన పేద బడుగు బలహీన వర్గాల వారికి అందిస్తున్న సేవలు రానున్న ఎన్నికల్లో విజ యసంకేతాలని అన్నారు. పుట్టినరోజు సంద ర్భంగా పార్టీ లో ఇంతమంది అభిమా నులు నన్ను ఆత్మీయంగా పలుకరించి అభినందించ డం జన్మ ధన్యమైందని తెలిపారు. ఇంతటి అభిమానం చూపిస్తున్న అందరికీ ధన్యవాదా లు తెలిపారు.నియోజకవర్గం లోని పార్టీ శ్రేణులతో పాటు సర్పంచ్ లు ఎంపీటీసిలు ఇతర పెద్దలు అభిమానులు ముఖ్యంగా అన్ని స్థాయిలో ఉన్న యువత పుట్టినరోజు వేడుకలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఈనెల 5న మంత్రి బొత్స జిల్లా పర్యటన

విశాలాంధ్ర - శ్రీకాకుళం : జిల్లా ఇన్చార్జి మంత్రి బొత్స సత్యనారాయణ ఈనెల 5వ తేదీన జిల్లాలో పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో పర్యటన వివరాలు తెలిపారు. 5వ తేదీ ఉదయం 11:30 గంటలకు మంత్రి విజయనగరం నుంచి టెక్కలికి చేరుకుంటారు. అక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతారు. అక్కడి నుంచి మధ్యాహ్నం 12:30 గంటలకు వజ్రపు కొత్తూరు మండలం బెండి గేటుకు చేరుకుంటారు. అక్కడ మధ్యాహ్న భోజన విరామ అనంతరం పలాసలోని కేకే రోడ్డునకు 3.00 గంటలకు చేరుకొని బహిరంగ సభలో పాల్గొంటారు. సాయంత్రం 5.00 గంటలకు మంత్రి తిరిగి విజయనగరం వెళ్తారని కలెక్టర్ పేర్కొన్నారు.

పారా లీగల్ వాలంటీర్లు స్వచ్ఛందంగా సేవ చేయాలి

విశాలాంధ్ర - శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ అమరావతి వారి ఆదేశం మేరకు, జిల్లా జడ్జి జునైద్ అహ్మద్ మౌలానా శు క్రవారం జిల్లా కోర్టులోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో పారా లీగల్ వాలంటీర్ల శిక్షణ కార్యక్రమానికి అర్హులు అగు అభ్యర్థుల ఎంపిక కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి పారా లీగల్ వాలంటీర్లు స్వచ్ఛందంగా సేవ చేయటానికి ముందుకు రావాలని, సామాజిక బాధ్యత కలిగి ఉండాలని, కోర్టు గౌరవ ప్రతిష్టలు కాపాడేలా ప్రవర్తించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సెలక్షన్ కమిటీ మెంబర్లుగా శ్రీకాకుళం జిల్లా మూడవ అదనపు జిల్లా జడ్జి మరియు ఫ్యామిలీ కోర్టు జడ్జ్ భాస్కరరావు, కార్యదర్శి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ మరియు సీనియర్ సివిల్ జడ్జి ఆర్ సన్యాసినాయుడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎం పి ఆర్ లా కాలేజ్ విద్యార్థులు, అంబేద్కర్ యూనివర్సిటీ లా కోర్సు విద్యార్థులు, మెప్మా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆదిత్యుని దర్శించుకున్న విజిలెన్స్ ఏఎస్పీ

విశాలాంధ్ర - అరసవల్లి : ప్రత్యక్షదైవం ఆరోగ్య ప్రదాత శ్రీ సూర్యనారాయణ స్వామి వారిని శుక్రవారం ఉదయం విశాఖపట్నం ఏఎస్పీ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ ప్రసన్న కుమార్ దేవాలయంనకు విచ్చేసి శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకర శర్మ ఘనంగా స్వాగతం పలికారు. తదుపరి ఆలయ అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వదించారు. వారికి శ్రీ స్వామి వారి జ్ఞాపిక ను ఆలయ ఈవో వి.హరి సూర్య ప్రకాష్ అందజేశారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం విజి లెన్స్ సిఐ వెంకు నాయుడు, శ్రీకాకుళం విజిలెన్స్ సిఐ వెంకట నారాయణ సీనియర్ అసిస్టెంట్ కృ ష్ణ మాచార్యులు, ఆలయ అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

పీజీ కోర్సుల్లో రెండో విడత వెబ్ కౌన్సిలింగ్ కు షెడ్యూల్ విడుదల

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశ్వ విద్యాలయంలో వివిధ పీజీ కోర్సుల్లో మిగులు సీట్లకు రెండో విడత వెబ్ కౌన్సిలింగ్ ఈ నెల 6వ తేదీ నుంచి ప్రారంభం కానుందని డా.బిఆర్ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య సిహెచ్.ఎ. రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఈ నెల 8వ తేదీ వరకు ఈ ప్రక్రియ కొనసాగనుందని, ఆన్లైన్లో సర్టిఫికెట్లు పరిశీలన మాత్రం ఈనెల 7వ తేదీ నుంచి 11వ తేదీ వరకు జరుగు తుందని తెలియజేశారు. అర్హులైన అభ్యర్థులకు ఈనెల 18వ తేదీన సీట్లు కేటాయింపు జరుగుతుందని, ఈనెల 20 తేదీ నుంచి 23లోగా తమ విభాగాలలో రిపోర్టింగ్ చేయవలసి ఉంటుందని సూచించారు.

మండల పరిధి మిల్లులకే మొదటి ప్రాధాన్యత

విశాలాంధ్ర - జలుమూరు : ఈ ఏడాది ధాన్యం కొనుగోలు రైతులకు మండల పరిధిలోని రైస్ మిల్లు లకే కేటాయించేందుకు మొదటి ప్రాధా న్యత ఇస్తున్నట్లు సివిల్ సప్లై డిఎం కే శ్రీనివాస్ తెలిపారు. జలుమూరు మండలంలోని పోగోడు ఆర్‌బికేలో ట్రాక్టర్ యజమానులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది ధాన్యం తరలించే ట్రాక్టర్లకు జిపిఎస్ అమర్చనున్నట్లు చెప్పారు. ఈక్రాప్ ఈకేవైసీ పూర్తి చేసిన రైతుల వద్ద నుండి 100శాతం ధాన్యం కొనుగోలు చేస్తామన్నారు.

మధుబాబుకు అమెరికా పురస్కారం

విశాలాంధ్ర - పలాస : మండలం బ్రాహ్మణ తర్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయులు ఆస్పన్న మధుబాబు అమెరికా రాజధాని వాషింగ్టన్ డి.సి. లో ఇంటర్నేషనల్ రీసెర్చ్ ఎక్స్చేంజి ప్రోగ్రాం లో భాగంగా ఫుల్ బ్రైట్ టీచింగ్ ఎక్స్ లైన్స్ అచీవ్ మెంట్ పురస్కారం ను శుక్రవారం అందుకున్నారు. దేశ రాజధాని న్యూఢిల్లీ లోని యునైటెడ్ స్టేట్స్ ఇండియా ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ప్రతినిధులు సెప్టెంబర్ 2021 లో దీనికి సంబంధించి అంతర్జాలం ద్వారా దరఖాస్తులు ఆహ్వానించగా ఆగష్టు 2022 లో ఇంటర్వ్యూలు నిర్వహించారు. మన దేశం నుంచి ఆరుగురు ఎంపిక కాగా అందులో ఆంధ్రప్రదేశ్ నుంచి మధుబాబు ఒకరు కావడం విశేషం. ప్రపంచవ్యాప్తంగా 68 దేశాలకు చెందిన 151 మంది ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు. 2023 సెప్టెంబర్ 13 నుంచి, నవంబర్ 2 వరకూ మొత్తం ఆరు వారాల పాటు అమెరికా లోని నార్త్ కరోలినా లోని గ్రీన్స్ బోరో యూని వర్సిటీ లో జరిగిన కార్యక్రమంలో వివిధ దేశాలకు చెందిన విద్యా వ్యవస్థలను అధ్యయనం, సంస్కృతుల మార్పిడి, ఆన్లైన్ టూల్స్ అభివృద్ధి, పాఠ్యపథకం పై అవగాహన, మూల్యాంకన విధానాలు, టోఫెల్ మొదలగు విషయాలపై జరిగిన వర్క్ షాప్ లో మధుబాబు పాల్గొని వాషింగ్టన్ లో జరిగిన కాన్వకేషన్‌లో ప్రశంసాపత్రాన్ని సీనియర్ ప్రాజెక్ట్ డైరెక్టర్ జోనాథన్ ఐరెక్స్ నుంచి అందుకున్నారు. మధుబాబుని పాఠశాల ప్రధానో పాధ్యాయులు కొర్ల వైకుంఠ రావు, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

స్టేట్ ఎడ్యుకేషనల్ సర్వే ఎగ్జామ్‌లో పరీక్ష రాస్తున్న విద్యార్థులు



విశాలాంధ్ర - పాతపట్నం : సెయింట్ ఆన్స్ కాన్వెంట్ స్కూల్లో మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఎన్సీఈఆర్టీ సిలబస్ అనుగుణంగా స్టేట్ ఎడ్యుకేషనల్ సర్వే ఎగ్జామ్ వారి ద్వారా మేథ్స్, ఇంగ్లీష్ సబ్జెక్టులపై పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలలో 3వ తరగతి నుండి 30 మంది విద్యార్థిని విద్యార్థులు 6వ తరగతి నుండి 30 మంది విద్యార్థిని విద్యార్థులు 9వ తరగతి నుండి 30 మంది విద్యార్థిని విద్యార్థులు మొత్తం 90 మంది విద్యార్థిని విద్యార్థులు ఈ పరీక్షలలో పాల్గొన్నారు. ఈ పరీక్షలకు చీఫ్ ఎగ్జామినర్ గా సీనియర్ ఉపాధ్యాయుడు ఎమ్మెస్సార్ ఎన్ వి ఆర్ శర్మ వ్యవహరించగా కోఆర్డినేటర్లుగా జ్యోతి భాగ్యలక్ష్మి రాజ్యలక్ష్మి, ఇన్విజిలేటర్స్ గా రవీంద్ర బరోడా, కాంచన, మౌనిక, వ్యవహరించారు. ఈ పరీక్ష లు స్కూల్ ప్రిన్సిపాల్, సిస్టర్ ప్రిన్సిలీ పాల్ పర్యవేక్షణలో జరిగాయి.

పూర్తి చేసిన గృహాలలో అన్ని సౌకర్యాలు ఉండాలి

జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్



విశాలాంధ్ర - శ్రీకాకుళం : పూర్తి చేసిన గృహాల్లో విద్యుత్, తాగునీరు, వంటి సౌకర్యాలు ఉండాలని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు కార్యక్రమం పై శు క్రవారం ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులకు మంజూరు చేసిన గృహ నిర్మాణాలు ప్రారంభించకపోతే అలాంటి లబ్ధిదారులకు మంజూరు చేసిన గృహాలు రద్దు చేసి మరో అర్హులైన లబ్ధిదారులకు మంజూరుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ విధంగా చేయడం వలన మరొకరు లబ్ధిపొందుతారని ఆయన వివరించారు. అక్టోబర్ తర్వాత సాధించిన పురోగతిపై మండలాల వారీగా ఆయన అడిగి తెలుసుకున్నారు. నెలలో కనీసం రెండు సార్లు కాంట్రాక్టర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లుతో సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. పూర్తి చేసిన గృహాలకు విద్యుత్, తాగునీరు సరఫరా చేయాలన్నారు. నివాసయోగ్యంగా ఉన్నాయా లేదని, ఒక వేళ విద్యుత్ లేకపోతే ఎపిఇపిడిఎల్ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కాలనీల్లో నివాసానికి యోగ్యంగా ఉన్న గృహాలకు జల్ జీవన్ మిషన్ ద్వారా తాగునీరు అందించాలన్నారు. ఆర్థిక సమస్యలుతో ఉన్న లబ్ధిదారులు ఎపియంలతో మాట్లాడి రుణాలు తీసుకొని గృహ నిర్మాణాలు చేపట్టాలని లబ్ధిదారులను అవగాహన పరచాలన్నారు. 2024 నాటికి గృహ నిర్మాణాలు పూర్తి కావాలని లబ్ధిదారులకు తెలియజేయాలన్నారు. మండల స్థాయిలో ప్రతీ లే ఔట్ లలో నిర్మిస్తున్న కాలనీలకు ఈపిడిసియల్, హౌసింగ్, ఆర్డబ్ల్యుఎస్ ఎఈలు సంయుక్తంగా పరిశీలించి అక్కడ ఆయా శాఖలకు సంబంధించి పెండింగ్ లో ఉన్న పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరిశీలించిన అన్ని మండలాల రిపోర్టులు నవంబరు 13వ తేదీ నాటికి అందజేయాలన్నారు. 3751 పియంఎవై/జి లబ్ధిదారులలో ఎంత మందికి రుణాలు మంజూరు చేశారో వివరాలు సేకరించాలని డిఆర్డిఎ పిడిని ఆదేశించారు. పట్టణంలో ఉన్న పియంఎవై/జి గృహాలకు ఎంత మంది రుణాలు పొందారు, గ్రూపు అర్హతను ఆధారంచేసుకొని రెండవ విడత కూడా రుణాలు మంజూరుకు చర్యలు తీసుకోవాలని మెప్మా పిడిని ఆదేశించారు. ఆర్చీలు నిర్మాణాలు పైన చర్చించారు. ఇటీవల రాష్ట్ర స్థాయిలో నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు ప్రారంభోత్సవంలో (గృహ నిర్మాణాలలో) జిల్లాకు రాష్ట్ర స్థాయిలో 3వ స్థానం వచ్చినందుకు ఇఇలు అప్పారావు, రామమూర్తి లకు జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ అవార్డులు అందజేశారు. ఈ సమావేశంలో గృహ నిర్మాణ శాఖ పిడి గణపతిరావు, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ ప్రసాదరావు, డిఆర్డిఎ పిడి విద్యాసాగర్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చల్లా ఓబులేసు, డ్వామా పీడీ చిట్టిరాజు, ఇఇలు రామమూర్తి, అప్పారావు, డిఈలు, ఎఈలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభకు గుర్తింపు... జిల్లా ఖ్యాతిని పెంచిన కళాకారులు

జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం : తమ ప్రమేయం లేకుండా తమ ప్రతిభను గుర్తించి వైఎస్ఆర్ జీవిత సాఫల్య పురస్కారానికి ఎంపిక చేసి రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించిన జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ కి ప్రశంసనీయ కృతజ్ఞతలు పద్మశ్రీ ఎడ్ల గోపాలరావు, తప్పెడగుళ్ళు కళా కారులు కోన సన్యాసిరావు తెలిపారు. శుక్రవారం సాయంత్రం ప్రముఖ పౌరాణిక కలియుగ నక్షత్రక గుర్తింపు పొందిన కేంద్ర ప్రభుత్వం చే పద్మశ్రీ పురస్కారము పొంది ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిష్టాత్మక వైఎస్సార్ జీవిత సాఫల్య పురస్కారాన్ని అందుకున్న ఎడ్ల గోపాలరావుని, ప్రాచీన జానపద కళ తప్పెటగుళ్ళు కళాకారుడు కోన సన్యాసిని జిల్లా కలెక్టర్ తన ఛాంబర్ లో ఘనంగా సత్కరించారు. కోన సన్యాసి తప్పెడగుళ్ల కళాకారులకు శిక్షణ ఇచ్చి పల్లె నుంచి ఢిల్లీ వరకు తప్పెడగుళ్ళు జానపద కళను వ్యాపింప చేశారన్నారు. కావున వారికి రాష్ట్ర ప్రభుత్వం వైఎస్ఆర్ జీవిత సాఫల్య పురస్కారాన్ని అందించిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి కె. బాల మాన్ సింగ్, ప్రముఖ వక్త విశ్రాంతి అధికారి జగన్నాథం నాయుడు పాల్గొన్నారు.

తప్పుడు కేసులతో చంద్రబాబును నిలువరించలేరు

టీడీపీ జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్

విశాలాంధ్ర - పొందూరు : తప్పుడు కేసులతో తమ అధినేత చంద్రబాబును వైసీపీ ప్రభు త్వం నిలువరించలేదని టీడీపీ జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్ అన్నారు. మండల కేంద్రంలో నూతన పార్టీ కార్యాలయ ఏర్పాట్లను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా విలేఖరులతో మాట్లాడారు. తప్పుడు కేసులతో భయపెట్టి ఎన్నికలలో ప్రచారాలు నిర్వహించ కుండా నివారించాలన్న పదకంలో భాగంగానే స్కిల్ క్సులో అక్రమఅరెస్టు చేశారన్నారు. రాజకీయంగా చంద్రబాబును ఎదుర్కొనలేకే జగన్రెడ్డి ఈ కుయుక్తులు పన్నుతున్నారని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వంలో ఇసుకలో రాష్ట్రప్రజలను దోచుకుంటున్న జగన్రెడ్డి ఇసుకను రాష్ట్రప్రజలకు ఉచితంగా అందించిన చంద్రబాబు మీద కేసు పెట్టడం విడ్డూరం గా ఉందన్నారు. తమ తప్పులను కప్పిపుచ్చుకోవడానికే చంద్రబాబు పై తప్పుడుకేసులు పెట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జడగ్రెడ్డి చేతకాని పాలనను, అరాచకాలను రాష్ట్రప్రజలు నిశితంగా గమనిస్తున్నారని రానున్న ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉందన్నారు. చంద్రబాబుమీద పెట్టిన తప్పుడుకేసులు మద్యం. ఇసుక కేసులే రానున్న కాలంలో జగన్రెడ్డి మెడకు చుట్టుకోవడం ఖాయమన్నారు. రవికుమార్తో పాటు మండల పార్టీ ఉపాధ్యక్షులు బి. గిరి. తెలుగుయువత జిల్లా ప్రధానకార్యదర్శి బలగ శంకర బాస్కర్, దుప్పల గణపతి, సీపాన బాస్కరరావు, కాలెపు శ్రీను, కిల్లాన బాస్కర్ తదితరు లు ఉన్నారు.

విశాలాంధ్ర

రాష్ట్రంలో కరువు తాండవం చేస్తుంటే...మీ కళ్లు బైర్లు కమ్మేయా...

- ఇక రైతులు పక్షాన ఉద్యమిస్తాం....
- మంత్రులు, యంత్రాంగం ఖబ్దాదార్
- రేపు అధికారం మాదే... రెండేళ్ల నష్టాన్ని పూరిస్తాం...

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులతో కరువు విలయతాండవం చేస్తుంటే మీకు కళ్ళు బైర్లు కమ్మేయా.. రైతులు కష్టాలు కళ్ళకు కనిపించటం లేదా... అని టిడిపి రాష్ట్ర అద్యక్షుడు, టెక్కలి శాసన సభ్యులు కింజరాపు అచ్చెన్నాయుడు ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన స్థానిక టిడిపి కార్యాలయంలో శుక్రవారం విలేకర్లుతో మాట్లాడారు. గతంలో టిడిపి పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎన్నో సార్లు ఇటువంటి వర్షాభావ పరిస్థితులు, కరువు కటకాలు వచ్చిన పరిస్థితులు చవిచూసామని, అయితే అప్పట్లో అవగాహన కలిగిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కావడం వల్ల అన్ని రకాల చర్యలు చేపట్టి రైతులకు కరువునుంచి గట్టెక్కించారని అయినప్పటికీ కరువు మండలాలను గుర్తించి రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ, పంట భీమా, ఎరువులు, పురుగుమందుల, విత్తనాలను రాయితీలపై అందించారన్నారు. నీరు - చెట్టు కార్యక్రమం ద్వారా చెరువులు, కాలువవలో పూడికల తీసి నీరును నిల్వచేసి పంటలకు సమృద్ధిగా సాగునీరు అందించామన్నారు. 2019 తరువాత జగన్ రెడ్డి పాలనలో రైతులకు కష్టాలు ప్రారంభ మయ్యాయని, ప్రకృతి శాశించటం సర్వ సాధరణమని దానిని అధిక మించటడానికి సమర్ధవంతమైన నాయకత్వం లేకపోవడంతో గడ్డు పరిస్థితి ఏర్పాడ్డాదన్నారు. ఈ యేడాది అయితే వరిస్థితులు మరిత జటిలమై పంటలకు నీటి చుక్క లేకపోవడం, మూగజీవాలు సైతం దాహంతో కొట్టుమిట్టాడే పరిస్థితి నెలకొందని రైతులు అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి వర్షాభావ పరిస్థితుల్లో పంటలు ఎండిపోయి తీవ్ర నష్టానికి గురయ్యారన్నారు. ఈ పరిస్థితులు పక్క రాష్ట్రాల్లో కూడా ఉన్నప్పటికీ ఆయా రాష్ట్రాల్లో ప్రభుత్వ యంత్రాంగం ఎప్పటికప్పుడు పరిస్థితులపై సమీక్షలు నిర్వహించి అవసరమైన చర్యలు చేపడుతున్నాయని, ఈ రాష్ట్రంలో అటువంటి పరిస్థితులు అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించకుండా రైతులు సమస్యలు గాలికి వదిలేసారని, అక్టోబర్ 30తేదీకే రాష్ట్ర ప్రభుత్వం అధ్యాయణం చేసి ప్రత్యేమ్నాయ చర్యలు చేపట్టి వలసి ఉండగా అవి చేయకుండా ఉన్నట్టుఉండి ఇబ్బండిముబ్బడిగా కేవలం 100 మండలాలనే కరవు మండలాలుగా ప్రకటించారని ఆయన ఎద్దేవా చేశారు. టిడిపి పార్టీ పరిశీలనలో 400 మండలాలు కరువుతో అల్లాడుతున్నాయని తేలిందని ఆయన స్పష్టం చేశారు. టిడిపి 9 మంది సభ్యులతో కూడిన కమిటి వేశామని ఇక రైతులు మధ్య తిరుగుతూ ఉద్య మిస్తామని ఇందుకు రైతులు సహ కరించాలని ఆయన పిలువు నిచ్చారు. శ్రీకాకుళం జిల్లా పేదరికంతో కూడి వ్యవసాయ ఆధారిత జిల్లాయని అదృష్టవశాత్తు ఈ జిల్లాలో వంశధార, నాగవళి నదులు ఉన్నప్పటికీ ఇసుక దోపిడి కోసం వైసిపీ నేతలు నీటిని ఎండగట్టి వ్యాపారం చేసుకోవటంతో ఇక్కడ కరువు పరిస్థితులు తప్పలేదన్నారు. జిల్లాలో వ్యవసాయ రంగంపై సాగునీటి కోసం ఒక్క సమీక్ష సమావేశం చేపట్టే దాఖలాలు కనరావటం లేదని, తాను మంత్రిగా ఉన్న ఐదేళ్ళుల్లో రైతులకు సాగునీటి కష్టాలు లేకుండా ఎప్పటి కప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ టెక్కలి నియోజకవర్గంలో 16 ఎత్తిపోతల పథకాలు ద్వారా పుష్కలంగా సాగునీరు అందించామని, ఈ యేడాది సాగునీరు పై అవగాహన లేని అసమద్ధ కలెక్టర్ శ్రీకేశ్ లాఠకర్ లాండుకు నీరందాలంటే ఎత్తిపోతల పథకాల పీజులను తొలగించారని అయితే ఇటీవల దసరాకు జిల్లాకు వచ్చినప్పుడు రైతులు తన వద్ద మెరపెట్టు కున్నారని వెంటనే జిల్లా కలెక్టర్, వంశధార ఎస్సీలకు ఎత్తిపోథల పథకాలకు విద్యుత్ పీజులు పెట్టి సాగునీరు అందించాలని సూచించగా కేవలం రెండు రోజులు మాత్రమే పథకాలకు పీజులు పెట్టి మళ్లీ తొలగించారని, ఇది సమంజసం కాదని, అవగాహన లేని కలెక్టర్ రైతులు నోట మట్టిక ొడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు, వెంటనే ఎత్తిపోతల పథకాలను సాగు నీరు అందించకపోతే రైతులతో కలిసి ఉద్యమిస్తామని అచ్చెన్నాయుడు హెచ్చ రించారు. రైతులు నోట మట్టికొడుతున్నారని శ్రీకాకుళం జిల్లలో ఇద్దరు మంత్రులు, ఒక శాసనసభ స్పీకర్ ఉండికూడా ఒక మండలాన్ని కూడా కరువు మండలంగా ప్రకటించలేదని, సొంత జిల్లాలో ఉన్న కరువు మీ కళ్లకు కనిపించటం లేదాయని ఆయన ప్రశ్నించారు. తాను మంత్రిగా ఉన్న ఐదేళ్ళపాటు జిల్లాలో నందిగాం మండలాన్ని కరువు మండంలగా ప్రకటించి రైతులకు అన్ని విధాల అదుకున్నామని ఇప్పటికైన ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ యంత్రాంగం శ్రీకాకుళం జిల్లాను కరువు జిల్లాగా ప్రక టించాలని ఆయన హితవు పలికారు. ఎన్నికల్లో 160 పైబడి స్థానాలు సాధించి మేమ ప్రభుత్వం అధికారం చేపట్ట బోతున్నాము. అప్పుడైనా ఈ రెండేళ్ళ కరువు భత్యాన్ని ప్రజలకు సమ కూర్చుతామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్య క్రమంలో టిడిపి నాయకులు చౌదరి ఛార్జి, బోయిన గోవింద రాజులు, చాపర గణపతిరావు, ఎ.బగాది శేషు, కల్లి నాగయ్యరెడ్డి, మల్లా బాలక్రిష్ణ పాల్గొన్నారు.

తిరుపతిలో వికలాంగులకు ప్రత్యేక వసతి కల్పించాలి: టీటీడీ జేఈఓను కోరిన అప్పన్న

విశాలాంధ్ర - సంతబొమ్మాలి : తిరుమల తిరుపతి దేవస్థానంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనానికి వచ్చిన వికలాంగులకు ప్రత్యేకంగా వసతి కల్పించాలని, సంతబొమ్మాలి మండలం బోరుభద్ర గ్రామానికి చెందిన గొనవు అప్పన్న టెలికాన్ఫరెన్స్ టిటిడి అధికారులను కోరారు. శుక్రవారం జరిగిన భక్తుల సౌకర్యార్థమై నిర్వహించిన టెలికాన్ఫరెన్స్ ఒక భక్తుడిగా అప్పన్న స్పందిస్తూ, టెలికాన్ఫరెన్స్‌లో టిటిడి జేఈఓతో మాట్లాడారు. అదే విధంగా వృద్ధులకు సైతం ప్రత్యేక వసతి కల్పించాలని కోరారు. అలాగే ఋషికొండలో తిరుమల తిరుపతి దేవస్థానం ప్రసాదం భక్తులకు అందేటట్లు చేయాలని కోరారు. అప్పన్న టెలి కాన్ఫరెన్స్ కోరిన మేరకు, జేఈవో స్పందిస్తూ మీరు మంచి ప్రశ్న వికలాంగులకు, వృద్ధులకు ఎంతో ఉపయోగపడే సూచన సలహా ఇచ్చారని సమాధానం ఇచ్చారు. అలాగే వికలాంగులు వృద్ధులు వచ్చేటప్పుడు దర్శనం సమయం లో వారితో పాటు కుటుంబ సభ్యులు సహాయకులుగా వస్తారని, వారందరికీ ప్రత్యేకంగా వస్తే కల్పించే చర్యలు చేపడతామని జేఈవో సమాధానం ఇచ్చారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర - పలాస : పలాస కాశీబుగ్గ మున్సి పాలిటీలో శనివారం ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సర ఫరాకు అంతరాయం కలుగుతుందని పలాస విద్యుత్ శాఖ ఈఈ ప్రసాదరావు తెలిపారు. విద్యుత్ పున రుద్ధరణ పనుల్లో భాగంగా విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఆయన తెలిపారు. కాశీబుగ్గ పరిధిలో పాత జాతీయ రహదారి, పూజారి వీధి, వెంకటేశ్వర కాలనీ, శ్రీనివాస్ నగర్, ఎంపీడీవో కార్యాలయం, రోటరీ నగర్, నెహ్రూ నగర్, నెమలి నారాయణపురం, తర్లకోట, అల్లుకోల, రెంటి కోట, లొద్దభద్ర, మేధా స్కూల్ రోడ్డు కాశీబుగ్గ ఉన్నత పాఠశాల ఏరియా తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా అంతరాయం ఉంటుందని ఆయన తెలిపారు.

విద్యార్థులకు ఆట వస్తువుల పంపిణీ

విశాలాంధ్ర - కవిటి : మండలం లోని ప్రాథమిక, ప్రాథ మిక ఉన్నత పాఠ శాలలకు వివిధ రకాల ఆట వస్తువులను పంపిణీ చేయడం జరిగిందనీ మండల విద్యాశాఖ అధికారి ధనుంజయ మజ్జి తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ ధనుంజయ మజ్జి మాట్లాడుతూ విద్యార్థులు ఆటల ద్వారా శారీరిక మాన సికంగా ఎదుగు దలకు క్రీడలు ఎంతో ప్రభావం చూపు తాయని అన్నారు. పంపిణీ చేయబడిన ఆట వస్తువులను సద్వినియోగం చేసి విద్యార్థులకు క్రీడల కొరకు కొంత సమయం కేటాయించాలని సూచించారు. ప్రాథమిక స్థాయి నుండి విద్యార్థులలో క్రీడాశక్తి పెంచి నట్లయితే భవిష్యత్తులో వారు వివిధ రకాల పోటీలకు హాజరై ప్రతిభ చూపించే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్య క్రమంలో సిఆర్పిలు తులసి, హేమారావు, ఆయా పాఠ శాలల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

స్వచ్ఛంద రక్తదాన శిబిరం

విశాలాంధ్ర - సోంపేట : ఆయుష్మాన్ కార్య క్రమంలో భాగంగా శుక్ర వారం మండలం బారువ సామాజిక ఆసుపత్రిలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కె.బాలకృష్ణ ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్తదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో 25 మంది తమ యొక్క రక్తాన్ని దానం చేయడం జరిగింది. ఈ రక్తదానంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఆసుపత్రి సిబ్బంది తరపున హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ రక్తదాన కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు డాక్టర్ జి.హేమంత్‌కుమార్, డాక్టర్ నరసింహ, డాక్టర్ ఇందు సింహ, డాక్టర్ సూర్య, డాక్టర్ చంద్రశేఖర్ తదితరులు తమ యొక్క రక్తాన్ని దానం చేయడం జరిగింది.

విదేశాల్లో చిక్కుకున్న గ్రామస్తులును స్వదేశానికి తెప్పించండి

టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడుకు కోరిన పిట్టవానిపేట గ్రామస్తులు

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : విదేశాల్లో చిక్కుకున్న లక్కివలస పంచాయతీ పిట్టవానిపేట గ్రామ స్థులును స్వదేశంకు తెప్పించండని టీడీపీ రాష్ట్ర అద్యక్షుడు, టెక్కలి శాసన సభ్యులు కింజరాపు అచ్చెన్నాయుడుకు శుక్రవారం తన టీడీపీ కార్యాలయంలో బాదిత కుటుంబాలు పిల్లలతో కలిసి వేడుకొన్నారు. లక్కివలస గ్రామస్థులు పొట్టకూటి కోసం సౌత్ అమెరికాలోని గయనాకు వెళ్లిన తూలు గారయ్య, తూలు సింహాచలం, తూలు రామారావులు అక్కడ పడుతున్న కష్టాలను, బాధాలను గ్రామస్థులుకు తెలియజేయగా బాదిత కుటుంబాలతో కలిసి గ్రామస్థులు వచ్చి పార్టీ కార్యాలయంలో ఉన్న అచ్చెన్నాయుడుకు తెలియజేసారు. ఆయన వెంటనే స్పందించి మీరు ఏమి భయపడకండియని ధైర్యంచెప్పి ఢిల్లీలో అధికారులుతో మాట్లాడి వారు స్వదేశంకు చేరుకొనే విధంగా మన పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు చొరవ తీసుకుంటారని హామీ ఇచ్చారు. అలాగే అచ్చెన్నాయుడు కోటబొమ్మాళి పార్టీ కార్యాలయంలో ఉన్నారని తెలుసుకొని టెక్కలి నియోజకవర్గంతో పాటు శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలకు చెందిన టిడిపి నాయకులు అయనకు మర్యాదపూర్వకంగా కలిసి పార్టీ విషయాలు చర్చించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు, మాజీ ఎంపీపీ తర్ర రామక్రిష్ణ, వెలమల కామేశ్వరరావు, విజయలక్ష్మి, వాన లక్ష్మి, బాడాన రమణమ్మ, దేవాది సింహాద్రి, బెండి అన్నపూర్ణ తదితరులు ఉన్నారు.

వైకాపా నుండి తెదేపాలో చేరిన కురుడు పంచాయతీ వాసులు

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : మండలం కురుడు పంచాయతీకి చెందిన 20 కుటుంబాలు శుక్రవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి రాష్ట్ర అద్యక్షుడు, టెక్కలి శాసన సభ్యులు కింజరాపు అచ్చెన్నాయుడు సమక్షంలో వైఎస్సార్‌సీపీ పార్టీ నుంచి టిడిపిలోకి చేరారు. పార్టీలో చేరిన వారికి అచ్చె న్నా యుడు టిడిపి కండువ వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం చేస్తున్న కక్షపూరిత పరిపాలన వలన రాష్ట్రం నాశనం అయిపోతుందని, ఆ పార్టీలో ఉంటే వారికి ప్రజలు నమ్మరని తెలుసుకొని వైకాపా నేతలు టీడీపిలోకి వచ్చేందుకు సిద్దంగా ఉన్నారని ఆయన తెలిపారు. పార్టీ చేరిన వారిలో బి.తవుడు, బి.గణపతి, బి.జగ్గారావు, ఎమ్. సోమేశ్, పి. దుర్గాప్రసాద్, పి.రమేష్, పి.కసవయ్య, ఏ.శ్రీను, యస్కె. హమద్, యస్కె. భాష,యస్కె. రజాక్, కె.రాము, ఎమ్. వీరాస్వామి, యస్. మస్తాన్ అచ్చెన్నాయుడు సమక్షంలో తెదేపాలో చేరారు.

చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే పేదల కష్టాలు తీరుతాయి

టీడీపీ రాష్ట్ర బిసీ కన్వీనర్ బోయిన గోవిందరాజులు

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే పేదల కష్టాలు తీరుతాయని లేకుంటే కష్టాలు మరింత పెరుగుతాయని తెలుగుదేశం పార్టీ బిసీ సాధికారిత కన్వీనర్ బోయిన గోవిందరాజులు అన్నారు. టిడిపి రాష్ట్ర అద్యక్షుడు కింజరాపు అచ్చె న్నాయుడు ఆదేశాలు మేరకు కోటబొమ్మాళి మేజరు పంచాయతీ పరిధి బూత్ నెంబర్ 308లో ఆయన స్థానిక టిడిపి నాయకులతో కలిసి శుక్రవారం భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికి వెళ్ళి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అందించబోయే పథకాలను ప్రమాణపత్రం ద్వారా ఇంటింటికి అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కోరాడ పెద్ద గోవిందా, ఎస్.రాంకుమార్, చిన్న గోవిందా, దేవాది సింహాద్రి, బొమ్మాళి ప్రసాదరావు, మూగి అచ్చెయ్యరెడ్డి, పి.గోపి. బైక్ రంగా, టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దాపరికం, లంచం లేకుండా ప్రజలకు ప్రభుత్వ పథకాలు

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనలో ప్రజలకు దాపరికం లంచం లేకుండా ప్రభుత్వ పథకాలు అందరికీ సమానంగా అందు తు న్నాయని సంత బొమ్మాళి మేజర్ పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి డాక్టర్ కళింగపట్నం అప్పారావు అన్నారు. సంతబొమ్మాళి పంచాయతీ అట్ల వరం గ్రామంలో శుక్రవారం ప్రజలతో సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ, ఇక్కడ వలంటీర్లు సైతం ఎటువంటి పక్షపాతం లేకుండా, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండి సంక్షేమ పథకాలు అందించేందుకు సహకరిస్తున్నారని అన్నారు. అలాగే అంట్లవరం గ్రామానికి మంచినీటి బోర్ కావాలని స్థానిక ప్రజలు సర్పంచ్ ప్రతినిధితో, పాటు ఆర్డబ్ల్యూఎస్ జె ఈ మధును కోరారు. ఈ సందర్భంగా ఆర్డబ్ల్యూ జేఈ మంచినీటి బోరు మంజూరు చేసేందుకు ఉన్నతాధికారులకు కోరుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు సభ్యులు, వాలంటీర్లు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

తెర మీదకు జిల్లాల పునర్విభజన

చిగురి స్తున్న భామిని మండలం వాసుల ఆశలు...

శ్రీకాకుళంలో కలపాలని డిమాండ్...

విశాలాంధ్ర - కొత్తూరు : యేడాది క్రితం జరిగిన జిల్లాల పునర్ విభజన లో తమకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దాలని. శ్రీకాకుళం జిల్లాలో కలపాలని పార్వతీపురం మన్యం జిల్లాలో ప్రస్తుతం ఉన్న భామిని మండల వాసులు పార్టీలకు అతితం గా కొరుతున్నారు పాలకుండ నియోజిక వర్గంలో నున్న భామిని మండలం ప్రజలకు జిల్లా కేంద్రం పార్వతీపులరం సుదూరంగా ఉంది తమ మండలాన్ని శ్రీకాకుళం జిల్లాలో ఉంచాలని జిల్లాల విభజన సమయంలో ఇక్కడ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఏకిగ్రివంగా తీర్మానం చేసింది.అయినా ఈ తీర్మానాన్ని పట్టించుకోకుండా పార్వతీపురం మన్యం జిల్లాలో కలిపారు ఇది ప్రజలకు ఎంతమాత్రం ఇష్టం లేదు ఇలాంటి జిల్లా విభజన సమస్యలు రాష్ట్రంలో చాలా ఉన్నాయి అని గుర్తించిన ప్రభుత్వం మరోసారి జిల్లాల పునర్ విభజన ను పరిశీలిస్తుందని అన్న వార్తలు మీడియా పత్రికలలో రావడంతో భామిని మండల వాసులు జిల్లా విభజన సమస్య పరిష్కారం అవుతుంది తమకు అనుకు లంగా ఉన్న శ్రీకాకుళం జిల్లాలో భామిని మండలాన్ని కలపాలని ఈ మండల ప్రజలు కోరుతున్నారు.

ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి : ఎస్పీ

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : పోలీసు సిబ్బంది విధి నిర్వహణలో ఒత్తిడికి గురికాకుండా ఆరోగ్యం పట్ల అప్రమంతగా ఉండాలని జిల్లా ఎస్పీ జి.ఆర్ రాధిక అన్నారు. శుక్రవారం నిర్వహించిన పోలీసు పెరేడ్లో పాల్గొన్న ఆమె గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతిరోజు తప్పనిసరిగా వ్యాయామం చేయాలన్నారు. మానసికంగా శారీరకంగా స్థిరంగా ఉంటే విధులను మరింత పకడ్బందీగా నిర్వహించ వచ్చు అన్నారు. ట్రైనీ సహాయ కలెక్టర్ రాఘవేంద్ర మీనాకు ఫెయిరీ జరిగే విధానాన్ని డాగ్ స్క్వాడ్ పనితీరు తదితర అంశాలను వివరించారు. పలువురు పోలీసు సిబ్బంది వారి వ్యక్తిగత ఆరోగ్య సమస్యలు వివరించగా ఎస్పీ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టిపి.విఠలేశ్వర్ జె. తిప్పేస్వామి డిఎస్పీలు జీవి ప్రసాదరావు ఎన్ వాసుదేవ్ డి.ప్రసాదరావు విజయ్ కుమార్ ఆర్ఐ ఉమ మహేష్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

6న విశ్వవిద్యాలయ స్థాయి కబడ్డీ జట్టు ఎంపికలు

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం పరిధిలోని అనుబంధ కళాశాల డిగ్రీ విద్యార్థుల నుంచి కబడ్డీ టీం ఎంపికలు ఈ నెల 6వ తేదీన శ్రీకాకుళం పట్టణం లోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో జరగనున్నాయి. విశ్వవిద్యాలయ స్థాయిలో ఎంపికైన ఈ టీమ్ కు, కాకినాడ జేఎన్టీయూలో జరిగే సౌత్ వెస్ట్ ఇంటర్ యూనివర్సిటీ స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు అర్హత ఉంటుందని యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యు కషన్ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. శ్రీనివాస రావు తెలిపారు. ఈ నెల 6న ఈ ఎంపికలు ఉదయం 9 గంటల నుంచి జరుగు తాయని ఆయా కళాశాలలో డిగ్రీ చదివిన విద్యా ర్థులు ఎంపికల్లో పాల్గొని సూచించారు. సంబ ంధిత ధ్రువపత్రాలు తీసుకుని విద్యార్థులు నేరుగా పోటీలకు హాజరుకావాలని తెలియజేశారు.

బాబుతో భవిష్యత్తు గ్యారంటీ

టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలమట

విశాలాంధ్ర - మెళియాపుట్టి : మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుతో మాత్రమే భవిష్యత్తు గ్యారంటీ అని దేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలమట సాగర్ అన్నారు. పార్టీ ఆదేశాల మేరకు బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని మండలంలోని పట్టు పురంలో మండలపార్టీ అధ్యక్షుడు భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు నిర్వహించారు. ఈ సందర్భంగా కలమట సాగర్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో రాష్ట్ర భవిష్యత్తును టీడీపీ-జనసేన ఉమ్మడిగా మార్చేబోతున్నాయని ప్రజలకు భరోసాను కల్పించారు. అంతేకాకుండా యువతకు ఉద్యోగ ఉపాధి కల్పన కావాలంటే టీడీపీ - జనసేనను రాబోవు ఎన్నికల్లో గెలిపించాలని పిలుపునిచ్చారు.

ఏఐకేఎంఎస్ జిల్లా మహాసభను జయప్రదం చేయండి

ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వంకల. మాధవరావు

విశాలాంధ్ర - పలాస/మందస : పలాస మండలం బొడ్డపాడు గ్రామంలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా 10వ మహాసభలను ఈనెల 7న నిర్వహిస్తున్నట్లు ఏఐ కేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వంకల. మాధవరావు తెలిపారు. శుక్రవారం పలాస, మందస మండలాల్లో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం రైతు వ్యతిరేక నల్ల చట్టాలు తీసుకొచ్చి వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ కబంధహస్తాల్లో పెట్టడం దారుణమన్నారు. రైతు వ్యతిరేక నల్ల చట్టాలును నిరసిస్తూ ఢిల్లీ కేంద్రంగా 365 రోజులపాటు రైతులు పెద్ద ఎత్తున ఉద్యమించారని, అదే విధంగా విద్యుత్ సంస్కరణల చట్టాన్ని, మోటార్లకు మీటర్లు తీసుకొచ్చి రైతాంగాన్ని తీవ్ర నష్టాలు గురిచేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతాంగం పండించినటువంటి పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఈ ఏడాది అతి తక్కువ వర్షపాతం నమోదయిందని, దీని వలన వరినాట్లు వేసిన రైతాంగం తీవ్ర నష్టాలకు గురై అప్పులు ఊబిలో కురుకు పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే నష్టపరిహార జాబితాలను సిద్ధం చేసి కరువు మండలను ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఉద్దాన ప్రాంతానికి జీవనాధారమైనటువంటి జీడి రైతులుకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. ఈ మహాసభలో రైతాంగ సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యక్రమం రూపొందించు కోవడానికి అధిక సంఖ్యలో రైతులు కూలీలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు మామిడి. భీమారావు, ఐఎఫ్‌టియు జిల్లా కన్వీనర్ జుత్తు. వీరస్వామి, మోహన్ రామారావు పాల్గొన్నారు.

పలాస కాశీబుగ్గ టౌన్ ప్లానింగ్ విభాగంపై ఏసీబీ తనిఖీలు

విశాలాంధ్ర - పలాస : పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ విభాగంలో జరుగుతున్న అవకతవకలపై శుక్రవారం శ్రీకాకుళం ఏసీబీ అధికారులు తనిఖీలు చేపట్టారు. కొంత మంది భవన యజమానులను కార్యాలయం రప్పించి విచారణ చేపట్టారు. ఎసిబి సిఐలు కె భాస్కరరావు, హరి, ఎస్‌వి.రమణతో పాటు పది మంది సిబ్బంది ఉదయం రెండు వాహనాల్లో మున్సిపల్ కార్యాల యానికి చేరుకున్నారు. నేరుగా టౌన్ ప్లానింగ్ విభాగం కార్యాలయం లోపలికి ప్రవేశించి మున్సిపల్ సిబ్బందిని అప్రమత్తం చేశారు. కార్యాలయంలో గల భవన నిర్మాణాలకు సంబంధించి రికార్డులను క్షుణ్ణంగా రాత్రి వరకు పరిశీలిస్తున్నారు. కార్యాలయం లోపలికి బయట వ్యక్తులు రాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. మున్సిపల్ కమిషనర్ టి నాగేంద్ర కుమార్, టౌన్ ప్లానింగ్ సిబ్బంది సమక్షంలో ఆన్ లైన్ రికార్డులు పరిశీలించారు. పద్మనాభపురం సమీపంలో ప్రైవేటు ఆస్పత్రి భవన నిర్మాణానికి సంబంధించి మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారులు అనుమతులు మంజూరు చేశారా.. ? లేదా..? అనే విషయాన్ని భవన యజమాని కార్యాలయానికి రప్పించి విచారించారు. ఈ సందర్భంగా సిఐ భాస్కరరావు మాట్లాడుతూ టౌన్ ప్లానింగ్ పై వచ్చిన పిర్యాదులు మేరకు రికార్డు తనిఖీలు చేపట్టామని, కొన్ని భవనాలు పరిశీలించడం జరిగిందని తెలిపారు. దీని పై ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని స్పష్టం చేశారు. మున్సిపల్ కార్యాలయంలో ఎసిబి అధికారులు తనిఖీలు చేపట్టడం జంట పట్టణాల్లో చర్చనీయాంశమయింది.

నిష్పక్షపాతంగా ఓటర్ జాబితా తయారు చేసుకోవాలి

విశాలాంధ్ర - కవిటి : ఓటర్ జాబితా తయారీలో బిఎల్ఓలు నిష్పక్షపాతంగా వ్యవహరించి వాటర్ జాబితా సిద్ధం చేయాలని మండల తహసీల్దార్ పి.శేఖర్ బిఎల్వో కు సూచించారు. ఈ మేరకు శుక్రవారం తహసిల్దార్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు భారత ఎన్నికల సంఘం, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈనెల 4,5 తేదీలలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు వారికి కేటాయించిన పోలింగ్ బూతుల పరిధిలో ఉండి అక్టోబర్ 20, 27 తేదీలలో ప్రకటించిన డ్రాఫ్ట్ వాటర్ జాబితా పైన అభ్యంతరాలు వుంటే గ్రామంలో ఉండే వివిధ రాజకీయ పార్టీల నాయకులు వద్ద నుండి స్వీకరించాలని తెలిపారు. అలాగే 2024 జనవరి 1వ తేదీ నాటికి అర్హులైన 18 ఏళ్లు నిండిన ఓటర్లకు నమోదు ప్రక్రియ చేపట్టాలని కోరారు. ఓటర్లు బదిలీలు నియోజకవర్గ, జిల్లా స్థాయిలో ఉంటే బదిలీ ప్రక్రియ కూడా చేపట్టాలని సూచించారు. బిఎల్‌వోలు ఈనెల 4, 5 తేదీలలో తప్పనిసరిగా పోలింగ్ స్టేషన్ పరిధిలో వుండి వాటిని స్వీకరించాలని అన్నారు. ఏ రోజు సమాచారాన్ని ఆరోజు సాయంత్రం ఐదు గంటలకు మండల తహసిల్దార్, మండల అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్ కు అందజేసి గ్రూపులో పోలింగ్ స్టేషన్ నెంబర్ తో పాటు ఫార్మ్ 6, 7, 8లు ఎన్ని వచ్చాయో వివరాలు తెలియజేస్తే ఆ సమాచారాన్ని నియోజకవర్గ చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ కు జిల్లా ఎన్నికల అధికారి వారికి అందజేస్తామని వారు రాష్ట్ర ఎన్నికల అధికారి వారికి తెలియజేస్తారని తెలిపారు. బిఎల్ఓలు ఈ మొత్తం ప్రక్రియ చేపట్టేటప్పుడు వాలంటీర్ వ్యవస్థకు దరిచేరనీయకూడదని తెలియజేశారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : స్థానికంగా ద్విచక్ర వాహనాల రిపేరింగ్ గ్యారేజ్ నిర్వహించు కుంటూ కుటుంభాన్ని పోషించుకునే యువకుడు ఇటీవల దసరా సమయంలో విద్యుత్ షాక్‌కు గురై మృత్యువాత పడగా అతని కుటుం బానికి తెలగ సంక్షేమ సంఘం శుక్రవారం ఆర్థిక సహాయాన్ని అందజేసింది. పట్టణంలో షరాబు వీధికి చెందిన బెహరా రమేష్ బైక్ సర్వీస్ చేస్తుండగా ప్రమాదానికి గురై మరణించాడు. కుటుంభ పోషణ చేసే వ్యక్తిని కోల్పోయి పేదరికంతో ఇబ్బందులు పడుతున్న మృతుని కుటుంభానికి 21వేల రూపాయలను తెలగ సంక్షేమ సంఘం ప్రతినిధులు కాశీపూరి బాలసూర్యకూమార్, కట్టా సూర్యప్రకాష్, ముత్యాల శ్రీను, పి.చిరంజీవి, మీన కుమార్, జోగారావులు అందజేసారు.

రాష్ట్రంలో ముఖ్యమంత్రికి కరువు కనిపించడం లేదా..?

160 స్థానాల్లో టీడీపీ గెలుపు ఖాయం

రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు

విశాలాంధ్ర - పలాస : రాష్ట్రంలో కరువు ఛాయలు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డికి కనిపించడం లేదా.? రాష్ట్రంలో వర్షాలు కురవక పంటలు నాశనం అవుతుంటే కంటి తుడుపు చర్యగా 100 మండ లాలను కరువు మండలాలుగా ప్రకటించడం ఎంత వరకు సమంజ సమని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ధ్వజమెత్తారు. కాశీబుగ్గ టికెఆర్ కళ్యాణ మండపంలో గురువారం రాత్రి టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష ఆధ్వర్యంలో వైసీపీ అసమ్మతి వర్గం మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు దువ్వాడ హేంబాబు చౌదరితో పాటు 25 మంది వైసీపీ అసమ్మతి నాయకులు, 150 మంది వైసీపీ కార్యకర్తలు టిపిడిలో చేరారు. వారికి టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లా డుతూ జిల్లాలో ఇద్దరు మంత్రులు, స్పీకర్ ఉన్న జిల్లాలో వరి పంటలు పూర్తిగా నాశనమైందని తెలిసిన ఎందుకు కరువు జిల్లాగా ప్రకటించ లేకపోయారని ప్రశ్నించారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే శ్రీకా కుళం జిల్లాను కరువు జిల్లాగా ప్రకటిస్తామని హామి ఇచ్చారు. 2024 ఎన్నికలు తర్వాత జగన్మోహన్ రెడ్డికు సూర్యుడు చంద్రుడు చూడలేడని, జీవితాంతం చిప్ప కూడు తప్పదన్నారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అవినీతి చేసాడని చెబుతున్న వైసీపీ నాయకులు ఒక్క అవినీతి చేసాడని నిరూపించ గలిగారని ప్రశ్నించారు. వైసీపీ పాలన వల్ల రాష్ట్ర అభివృద్ధి 50 ఏళ్ళు వెనక్కి వెళ్లిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. మద్యం నుంచి రోజుకు రూ. 3 కోట్లు తాడేపల్లి ప్యాలెస్ కు వెళ్ళుతుందని, మద్యం అవినీతి ఎవరు చేస్తున్నారో ప్రజలు తెలుసుకోవాలన్నారు. రాష్ట్రంలో 160 స్థానాల్లో టిడిపి గెలుపు సాధిస్తుందని, పులివెందులలో టిడిపి జెండా గెలుపు ఖాయమని జోష్యం చెప్పారు. పాడి పరిశ్రమ శాఖలో పాల వెల్లువ పథకం ద్వారా మూడు లక్షల పశువులు కొనుగోలు చేసామని చెబుతూ రూ. 2000 కోట్లు అవినీతికి పాల్పడినట్లు వార్తలు బయటకు వస్తున్నాయని, ఇదే నిజమైతే రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు జైలుకు పంపడం ఖాయమన్నారు. పలాసలో భూకబ్జాలు చేయడం తప్ప ఏమి అభివృద్ధి చేశారో చెప్పగలరా అంటూ మంత్రికి ప్రశ్నించారు. జీడి రైతుల సమస్య పట్టించుకోలేదు, కె టి రోడ్డు నిర్మాణం పూర్తి చేయలేదు, వజ్రపు కొత్తూరులో జెట్టి నిర్మాణానికి శంకుస్థాపన చేసి గాలికొదిలేసారన్నారు. రైల్వే వంతెనకు రెండోసారి శంకుస్థాపన చేసి బిత్తర చూపులు తప్ప పూర్తి చేయలేరన్నారు. నాలుగేళ్లుగా వంశధార శివారు భూములకు సాగునీరు ఇచ్చారా అని మంత్రికి ప్రశ్నించారు. అచ్చెన్నాయుడు నిర్మాణం చేసిన లిఫ్ట్ ఇరిగేషన్ కు ఫీజులు తీయడం తప్ప మంత్రిగా పనికి రావన్నారు. పలాసలో వైసీపీ నాయకులు టిడిపిలోకి చేరేందుకు తమకు టచ్ లో ఉన్నారని, రానున్న ఎన్నికల్లో మంత్రి సీదిరి అప్పలరాజు సీటు ఖాళీ కావడం తథ్యమని, పలాసలో గౌతు శిరీష గెలుపు ఖాయమని జోస్యం చెప్పారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం ప్రతీ ఒక్కరు కలిసి కట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపి కింజరాపు రామ్మోహన్ నాయుడు టిడిపి జిల్లా అధ్యక్షుడు కూన రవి కుమార్, మాజీ మంత్రి గౌతు శివాజీ, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు, మాజీ టిడిపి జిల్లా అధ్యక్షుడు చౌదరి నారాయణమూర్తి బాబ్జి, పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీతో పాటు పలాస మందస వజ్రపుకొత్తూరు మండలాల టిడిపి అధ్యక్షులు కార్యదర్శులు, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.